


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 145 | 19-08-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కనవ్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు.

వివరాలు 2లో..



## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.



# తెలంగాణలో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తెస్తం

మళ్లీ పవర్‌లోకి రావాలంటే
గౌడ కులస్తుల
సహకారం కావాలి
బహుజనుల నుంచి
పుట్టుకొచ్చిన గొప్ప వీరుడు
పాపన్న గౌడ్
వచ్చే ఎన్నికల్లో
117 సీట్లు మనవే..
సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 117 సీట్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అంచనా వేశారు. కాంగ్రెస్ మళ్లీ పవర్‌లోకి రావాలంటే గౌడ కులస్తుల సహకారం కావాలని కోరారు. బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర మంగళవారం (ఆగస్ట్ 18) ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్యాంక్ బండ్ మీద కాకుండా వేరే చోట సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్నారు.. కానీ నగరం నడిబొడ్డున ట్యాంక్ బండ్ మీద ఆయన విగ్రహం ఉండాలని తానే సూచించానని తెలిపారు. ఇందులో భాగంగానే ట్యాంక్ బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పుడు ట్యాంక్ బండ్ కు వచ్చే ప్రతిఒక్కరూ సర్వాయి పాపన్న విగ్రహం చూసి ఆయన చరిత్ర తెలుసుకుంటారని అన్నారు. బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉందని.. కానీ గత బీఆర్ఎస్ సర్కార్ బహుజనుల అభిప్రాయాన్ని పట్టించుకోలేదన్నారు. బహుజనుల కోరిక మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇది బహుజనుల తెలంగాణ అని అన్నారు. ఇందిరమ్మ పాలన సామాజిక న్యాయం, సమానమైన అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మనకు బర్రెలు, గొర్రెలు ఇచ్చింది. గొర్రెలు, బర్రెలు మనకు.. వాళ్ల పిల్లలేమో రాజ్యలేలాలా అని నిలదీశారు. చదవాలనే ఆకాంక్ష ఉన్న పేదరికం అడ్డొచ్చేది.. అయినప్పటికీ కుల వృత్తులు చేసుకుంటూనే పిల్లలను చదివించారన్నారు. పిల్లలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇచ్చే బాధ్యత నాదని.. ఎల్కేజీ నుంచి పీజీ వరకు చదివించే బాధ్యత నాదన్నారు. మన పిల్లలు బాగుపడాలంటే చదువు ఒక్కటే పరిష్కారమని పేర్కొన్నారు.

## హరీష్ రావు కాదు.. అబద్దాల రావు

### మరోమారు మంత్రి పొంగులేటి విమర్శలు



మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని అన్నారు. మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు.

వార్త 2లో



2

## కెబిఆర్ పార్క్ చుట్టూ వన్‌వే అమలు

ఏడాదిన్నరపాటు అమలు
కానున్న ఆంక్షలు
ఫ్లై ఓవర్లు, అండర్
పాస్‌ల నిర్మాణం
ట్రాఫిక్ సూచనలను
పాటించాలన్న సజ్జనార్

## పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

2



నిషేధిత జాబితా భూములకు
నైతిక బాధ్యత వహించాలి
సారీలు చెప్పి
సరిపుచ్చుకోవడం కుదరదు
బాధితుల కోసం జనతా
గ్యారేజ్ తెరిచే ఉంటుంది
బిఆర్ఎస్ నేత
హరీస్ రావు డిమాండ్

## పేదలకు భూమి పంపిణీ అత్యావశ్యకం

టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ
పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం
టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరిక



2

తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్.. టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు.

## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం



2

ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు
తొలగించడం అన్యాయం
22శాతం ఓట్ల తొలగింపు
దుర్మార్గపు చర్య
తెలంగాణలో సర్
ప్రక్రియను పొడిగించాలి
పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్
డిమాండ్

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

2



# నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

### ప్రధాని మోడీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ కామెంట్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కనన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దిమాగీ నక్సల్స్ అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతూనే ఉంది. మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్.. తను దిమాగీ నక్సల్ అయినందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తను నిజమైన దేశభక్తుడినని.. బీజేపీకి భయపడేవాడిని కాదని అన్నారు. 80వ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయిన విషయం తెలిసిందే. దేశంలో ఆయుధాలు పట్టి అడవుల్లో ఉండే నక్సల్స్ ను అంతం చేశామని.. దిమాగీ నక్సల్స్ హింసను ప్రేరేపించేందుకు ఎదురు చూస్తున్నారని.. సమాజాన్ని తప్పుడు దోవ పట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ల్గ÷ర్యంగా ప్రశ్నించే వారు దిమాగీ నక్సల్స్.. ఎవరైతే బీజేపీకి భయపడకుండా ప్రశ్నిస్తారో వాళ్లంతా మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్స్. ఒకవేళ భగత్ సింగ్ , అంబేద్కర్ ఇప్పటికీ బతికే ఉంటే.. వాళ్లను కూడా ప్రధాని మోదీ.. దిమాగీ నక్సల్స్ అనేవారేమోనని మండిపడ్డారు. జవాబుదారీ వ్యవస్థ, అవినీతి లేని సమాజం, ప్రజలకు సౌకర్యాలు, హాస్పిటల్స్ స్కూల్స్, , డ్రైనేజీ సిస్టమ్ మొదలైన వాటిపై ప్రశ్నించే వారు మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్సేనా అని ప్రశ్నించారు. నేను నిజమైన దేశ భక్తుడిని అందుకే నేను దిమాగీ నక్సల్.. అంటూ చెప్పుకొచ్చారు.

# బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

### 22ఏ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్

### రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంలో ఈటల చేసిన ఆరోపణలపై ప్రభుత్వం లేదా సంబంధిత వర్గాల స్పందన వెలువడాల్సి ఉంది.

# హరీష్ రావు కాదు..అబద్ధాల రావు

### మరోమారు మంత్రి పొంగులేటి విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్ధాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని అన్నారు. ఆయన ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివ్వోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చితంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

# పేదలకు భూమి పంపిణీ అత్యావశ్యకం

### టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ

### పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం

### టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్.. టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని భూమిలేని పేదలకు ఎకరం చొప్పున భూమి ఇచ్చేలా 'భూ లక్ష్మి పథకం' అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కవిత ప్రకటించారు. రాష్ట్రంలో భూమి పంపిణీ అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భూమి కేవలం లావాదేవీల అంశంగా కనిపించవచ్చని, అయితే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి జీవనాధారమని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సోదరులపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వారి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందని ఆరోపిస్తూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల ప్రభావం ప్రభుత్వంలో కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. గత 31 నెలల్లో ఆ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముందు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకే రోజు శివధర్‌రెడ్డి, వీహెచ్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే ఇద్దరి వేతనాల్లో తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషన్‌లో ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత సూచించారు. విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం అటవికా న్యాయమని విమర్శించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఒక రకమైన చర్యలు.. లో క్లాస్ మాట్లాడితే మరో రకమైన చర్యలు తీసుకుంటారా ఇదేనా రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయం? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రేవంత్ రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి భూమి అంటే కమర్షియల్ ట్రాన్సాక్షన్‌గా మారిపోయిందని ధ్వజమెత్తారు.

# పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

### నిషేధిత జాబితా భూములకు నైతిక బాధ్యత వహించాలి

### సారీలు చెప్పి సరిపుచ్చుకోవడం కుదరదు

### బాధితుల కోసం జనతా గ్యారేజ్ తెరిచే ఉంటుంది

### బిఆర్ఎస్ నేత హరీస్ రావు డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



మీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి విడిపించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్ట్రార్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని హరీశ్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నంబర్ పని చేయకపోయినా మా జనతా గ్యారేజ్ అంటే తెలంగాణ భవన్ తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. మూసిపరివాహక ప్రాంతంలోని ఇండ్లను హైడ్రా కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు జనతా గ్యారేజ్ తలుపు తట్టారని, అప్పుడు వాళ్లకు న్యాయం చేశామని అన్నారు. అదేవిధంగా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30 శాతం గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30శాతం కమీషన్ అడుగుతున్నారని అంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమీషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుంది.. ప్రజలకు అండగా ఉంటుంది. ప్రజల ఆస్తులపై మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే పాతర వేస్తారు. ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ పనిచేయట్లేదు... మీ జనతా గ్యారేజ్ తెలంగాణ భవన్ ఎప్పుడూ మీకోసం తెరిచే ఉంటుంది' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# కెబిఆర్ పార్క్ చుట్టూ వన్‌వే అమలు

### ఏడాదిన్నరపాటు అమలు కానున్న ఆంక్షలు

### ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం

### ట్రాఫిక్ సూచనలను పాటించాలన్న సజ్జన్నార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే ట్రాఫిక్ అమల్లోకి వచ్చింది. 18న అమల్లోకి వచ్చిన ఈ ప్రక్రియ నుంచి ఏడాదిన్నరపాటు కేబీఆర్ పార్క్ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాల్సి ఉంటుంది. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టిన 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకే వన్ వే ట్రాఫిక్ అమలు చేస్తున్నట్టు సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, రోడ్ నెం.45 మీదుగా ఐటీ కారిడార్‌కు వెళ్లే వాహనదారులు.. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి బసవతారకం, ఫిల్మ్ నగర్ మీదుగా రోడ్ నెం.45 చేరుకొని అక్కడి నుంచి ఐటీ కారిడార్‌కు చేరుకోవచ్చని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. హెచ్– సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.1300 కోట్ల వ్యయంతో కేబీఆర్ పార్కు చుట్టూ వీటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ పార్కు చుట్టూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు పార్కు చుట్టూ వన్ వే చేశామని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో చాలామంది ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. 'కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే కి సహకారం అందిస్తున్నందుకు అందరికి ధన్యవాదములు. అగ్రసేన్ చౌరస్తా రోడ్ నం 45, చెక్ పోస్ట్, వెంకటగిరి దగ్గర కాస్త ఇబ్బంది కలిగింది. డ్రోన్స్ ద్వారా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని చోట్ల సూచికలు పెట్టాల్సి ఉంది. సాంకేతికతను ఉపయోగించి ఇంకా ఎటువంటి మార్పులు చేయాలో చూస్తాం. ముఖ్యంగా కొంత మంది సూచనలు పాటించకుండా వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ఇచ్చే సూచనలు పాటిస్తూ వాహనదారులు ముందుకు వెళ్లాలని సూచిస్తున్నామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

### ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం

### 22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య

### తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి

### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్,**

2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. హైదరాబాద్ నగరంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) అనేక ప్రాంతాల్లో ఓటర్ల ఇళ్లకు వెళ్లలేదని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ముఖ్యంగా పేదలు, వలస కూలీల ఓట్లే పెద్ద సంఖ్యలో తొలగించారని విమర్శించారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎలాంటి కారణం లేకుండా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. మొత్తంగా 92 లక్షల ఓట్లను ప్రశ్నార్థకం చేశారని పేర్కొన్నారు. డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పు కారణంగా 2002 నాటి ఓటర్ల వివరాలతో ప్రస్తుత జాబితాను సరిపోల్చడంలో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాతో ముడిపెట్టకుండా అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. లక్షలాది మంది ఓట్లను తొలగించి ప్రజాస్వామ్య దేశంగా ఎలా చెప్పుకుంటామని మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణ పక్రియలో జరిగిన తొలగింపులపై సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఓటర్లకు తిరిగి ఓటు హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

### తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి

### అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు

### కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు

### నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం

### సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం

### అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ

### నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,**

ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెళి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ÷ృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు. అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? వాస్తవంగా వినియోగించగల నీరు ఎంత? ఇప్పటికే కేటాయించిన అవసరాలు ఎంత? వాటన్నింటినీ మినహాయించిన తర్వాత సాగునీటికి మిగిలేది ఎంత? అన్న వివరాలు ప్రతి నివేదికలో స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నిల్వలు, ప్రవాహాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ÷ుగిలిన ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్పష్టమని మంత్రి పేర్కొన్నారు. నమ్మదగిన ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకొని నిలువునా ఉన్న పంటలను కాపాడాలని, ప్రవాహాలపై అనిశ్చితి ఉన్న జలాశయాల్లో నీటిని జాగ్రత్తగా సంరక్షించాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని ఆదేశించారు. వైరా రిజర్వాయర్ పరిస్థితిని ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, గోదావరి జలాలతో తిరిగి నింపుకునే అవకాశం ఉన్నప్పుడు సాగునీటి విడుదలలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. సహజ ప్రవాహాలపై మాత్రమే ఆధారపడే జలాశయాల్లో నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమేనని, కానీ నమ్మదగిన ప్రత్యామ్నాయ వనరుల నుంచి తిరిగి నింపుకునే అవకాశం ఉన్న చోట సాగునీటిని అనవసరంగా నిలిపివేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. దేవాదుల, నిజాంసాగర్, స్వర్ణ, సదర్మట్ ఆనకట్ట, రామడుగు, బుగ్గలవాగు, రామపల్లి, పాలెంవాగు, గౌరవవరం, పోచారం, రాజీవ్ సాగర్, నెలవాయి, వట్టివాగు, నల్లవాగు, పాల్వాయి పురుషోత్తంరావు (ఎర్రవాగు), చెల్మెలవాగు (ఎన్టీఆర్ సాగర్) ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసీ జలాలను కూడా సమర్థంగా వినియోగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగునీటి ప్రణాళికలు జలాశయంలోని వాస్తవ నిల్వలు, వస్తున్న ప్రవాహాలకు అనుగుణంగానే ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నిజాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్, సింగూరు సహా గోదావరి బేసిన్‌లోని ఇతర ప్రధాన జలాశయాల పరిస్థితిని కూడా సమగ్రంగా సమీక్షించారు. సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్యామ్‌కు అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను వేగవంతం చేయాలని, తాజా నీటి నిల్వలను మరోసారి ధ్రువీకరించి సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీర్లకు సూచించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి తవ్వకం కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**వీణవంక, ఆగస్టు 18 ( అక్షర కలం ):**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను చేపూరి మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ప్రజల్లో ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, యువకులు, గ్రామస్థుల పాల్గొన్నారు..

# పోతిరెడ్డిపల్లిలో ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ధర్నా



**వీణవంక, ఆగస్టు 18 ( అక్షర కలం )**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి నిత్యం వీణవంక, కరీంనగర్‌కు వందలాది మంది ప్రజలు ప్రయాణిస్తుంటారు. అయితే ఈ మార్గంలో ప్రయాణం ప్రస్తుతం యమలోకాన్ని తలపిస్తోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?మానేరు వాగు నుండి ఇసుక క్వారీ యాజమాన్యం నిత్యం వందలాది లారీలలో భారీగా ఇసుకను రవాణా చేస్తుండటంతో ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. కనీసం మోటార్ సైకిల్‌పై కూడా వెళ్లలేని రీతిలో రహదారి గోతులు పడి ఘోరంగా తయారైంది. రెండు రోజుల క్రితం ఇద్దరు పిల్లలతో కలిసి బైక్‌పై రెడ్డిపల్లి వెళ్తున్న ఒక కుటుంబం రోడ్డుపై ఉన్న పెద్ద గుంతలో పడి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు.. ?ఈ నేపథ్యంలో, క్వారీ యాజమాన్యం వెంటనే స్పందించి తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టిన తర్వాతే ఇసుక రవాణా సాగించాలని డిమాండ్ చేస్తూ పోతిరెడ్డిపల్లి ప్రజలు, ప్రజాప్రతినిధులు క్వారీ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. పంజాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మధుకర్, సమ్మయ్య, ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య, గౌడ సంఘం నాయకులు రాపర్తి సతీష్, తాళ్ళపల్లి శ్రీనివాస్, తాళ్ళపల్లి రాజు, రాపర్తి కొండల్, పంజాల రవి, రాపర్తి శ్రీనివాస్, చేపూరి రాజు, బిక్షపతి, మునిగల రాజు, పానుగంటి రాజు, వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, ఐలయ్య, మల్లేష్, రవి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# 'సర్వాయి' పోరాటం స్ఫూర్తిదాయకం

**కరీంనగర్, ఆగస్టు 18 ( అక్షర కలం ):**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు నిర్వహించారు.



అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, బీసీ, గౌడ సంక్షేమ సంఘం నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఎక్స్‌గ్రేషియాతో పాటు కాటమయ్య రక్షణ కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 3,412 మంది కల్లుగీత కార్మికులకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. సంఘాల నాయకులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, బాలికల విద్యకు ప్రాధాన్యం ఇచ్చి వారు ఉన్నత స్థానాలకు చేరేలా ప్రోత్సహించాలని సూచించారు. ఐక్యంగా పనిచేసి నియోజకవర్గాల వారీగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న నిర్మించిన కోట నేటికీ ఆయన ఘనతను చాటుతోందన్నారు. ఆయన ఆశయాలు, జీవన విధానం, దూరదృష్టిని నేటి తరానికి తెలియజేయాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న వంటి వీరులు అన్ని వర్గాలకు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, గౌడ సంఘాల నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ గన్నేరువరం నూతన భవన పనుల పరిశీలన

**కరీంనగర్, ఆగస్టు 18 ( అక్షర కలం ) :**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపడుతున్న ఆరోగ్య మౌలిక వసతుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రాజగోపాల్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి గన్నేరువరం పీహెచ్‌సీని సందర్శించి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవనంలోని గదులు, సదుపాయాలు, పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. అనంతరం థిమ్మాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని అల్గునూరు సబ్‌సెంటర్‌ను సందర్శించి మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్, వైద్య సేవలను పరిశీలించారు. అవసరమైన మందులు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని, గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.



# ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తేవాలి

## ప్రభుత్వ దావఖానా సమస్యలపై సిపిఐ(ఎం) సర్వే

**అక్షర కలం/ కారేపల్లి:**



కారేపల్లి, ఆగస్టు 18: ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో నెలకొన్న సమస్యలపై సీపీఎం బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది, మందుల లభ్యత, వైద్య పరికరాలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద, గిరిజన ప్రజలు ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడుతున్నారని, అయితే ఆసుపత్రిలో ఎక్స్రే తదితర రోగ నిర్ధారణ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి,మాణిక్యారం చీమలపాడు ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి ని మంజూరు చేయాలని అవసరమైన వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది, 102 అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని ఖాళీగా ఉన్న మహిళా డాక్టర్, ఫార్మాసిస్ట్, సూపర్వైజర్ పోస్టల్ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అత్యధిక జనాభా కలిగి మారుమూల ప్రాంతాల ఏజెన్సీ ప్రజల ప్రభుత్వ వైద్యం అందించుటకు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా వైద్యశాఖ ఉన్నత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా (పి హెచ్ సి) నీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) గా అప్ గ్రేడ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు ఈ సర్వేలో పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, కొండబోయిన ఉమావతి, బానోత్ బన్సీలాల్,తలారి దేవ ప్రకాష్,కేశగాని ఉపేందర్, ముక్కా సీతారాములు, దాసరి మల్లయ్య, అజ్మీర్ శోభన్, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, పండగ కొండయ్య, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యున్నతికి పాటుపడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు మరువలేనివి...- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్, ఆగస్టు 18( అక్షర కలం ):**

బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. మంగళవారం సర్దార్ సర్వాయి



పాపన్న గౌడ్ 376 వ జయంతిని పురస్కరించుకుని పసుపులేరు ఒడ్డున రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలమాలలు వేసి బి.సి. అధికారులు, బి.సి. కులసంఘాలు, ఇతర కులసంఘ నాయకులతో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కవులు, కళాకారులకు నిలయమని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర రచించి భావితరాలకు పుస్తక రూపంలోఅందించాలన్నారు. అణగారిన వర్గాల, శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన మహానీయుడని కొనియాడారు. చైతన్యానికి స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధుని గాథలు ప్రతి ఒక్కరికితెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్, బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి గంగా కిషన్, ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ , నరసింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, బిసి కుల సంఘ ప్రతినిధులు దామోదర్ గౌడ్ , జనార్దన్ గౌడ్ , కృష్ణ గౌడ్ , చింతకింది కృష్ణగౌడ్ , లక్ష్మీనారాయణ గౌడ్ ఇతర కుల సంఘాల ప్రతినిధులు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారంలో మెదక్ మిల్లి అసోసియేషన్ సౌజన్యం తో కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు....

**కొల్చారం, ఆగస్టు 18(అక్షరకలం):**

మహిళలకు ఉపాధి తో పాటు, స్వయం శక్తి తో ఏదగడానికి కుట్టు శిక్షణ ఎంతో దోహదపడుతుంది అని మెదక్ మిల్లి



అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఉమర్ ఖాన్, సుప్రీమ్ బాడీ మెంబర్ మీర్ జాఫరుల్లా తహెర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ సదత్ అలీ జకీ, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ రియజోద్దీన్, ఖాజా సిద్దిక్ మయ్యాద్దీన్, అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లో మెదక్ మిల్లి అసోసియేషన్ సౌజన్యం తో కుట్టు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ మిల్లి అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఉమర్ ఖాన్, జయింట్ సెక్రటరీ రియజోద్దీన్, జాఫరుల్లా తహెర్ లు ముఖ్య అతిథులుగా హాజరై, శిక్షణ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అంతరం వారు మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి తో ఎదగడానికి కుట్టు శిక్షణ శిబిరం ఎంతో దోహదపడుతుంది అన్నారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిక్షణ శిబిరం నిర్వహిస్తారని, మూడు నెలల నిర్ణిత గడువులో శిక్షణ పూర్తి అవుతుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా ఎవరైనా తమ పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెలే నజీమా, ఇంఛార్జి సానియా సమీరా, శిక్షకులు హైమాది బేగం, స్థానికులు అరిఫోద్దీన్, ఖదీర్, హైమద్, సమీర్, ఆర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక టిప్పర్లు, ఒక ట్రాక్టర్ పట్టివేత: మరికల్ ఎస్ఐ గాయత్రి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,18)**

మరికల్: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను, ఒక ట్రాక్టర్‌ను మరికల్ పోలీసులు పట్టుకున్నారు. మరికల్ గ్రామ శివారులోని కనక మహాలక్ష్మి రెస్టారెంట్ సమీపంలో తనిఖీలు నిర్వహించగా ఈ వాహనాలను పట్టుకున్నట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. టిప్పర్ డ్రైవర్లు గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆర్. బాలుగా, తిగలపల్లి గ్రామానికి చెందిన మహేందర్, ట్రాక్టర్ డ్రైవర్ మహేష్ గా గుర్తించారు. వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అట్టి వ్యక్తులపై కఠిన



చర్యలు తీసుకుంటామని ఎస్సై గాయత్రి హెచ్చరించారు.

# కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రిలో ఎంపీ రఘురాం రెడ్డి ఆకస్మిక తనిఖీ

## మందుల కొరత, సౌకర్యాలపై ఆరా

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐసీయూ (ఇంటెన్సివ్ కేర్ యూనిట్)తో పాటు జనరల్ వార్డును పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు మరియు ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ?ఈ తనిఖీ సమయంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవడం గమనార్హం. మందుల స్టాక్‌కు సంబంధించిన వివరాలపై ఆరా తీయగా, ఇటీవలె బదిలీపై వచ్చానని అక్కడ అందుబాటులో ఉన్న ఒక మహిళా వైద్యురాలు సమాధానమిచ్చారు. ఆస్పత్రిలో మందుల కొరత ఉందంటూ తనకు పలు ఫిర్యాదులు అందాయని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ అధికారులను ఆదేశించారు. అనంతరం దిశ సమావేశం సమయం కావడంతో ఆయన మధ్యాహ్నం 3:10 గంటల ప్రాంతంలో కలెక్టరేట్ కు బయలుదేరి వెళ్లారు.



# ఛాయాచిత్రం ఆయనకు ప్రాణం

## ఛాయాచిత్రాల చిత్రీకరణలో ఆయన తీరే వేరు

## మంచిర్యాలకు చెందిన ఉమా యాడ్స్ నిర్వాహకుడు జక్కుల రాజు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18:**

ఆయనకు కంటికి కనబడ్డ సంఘటనలను, సామాజిక అంశాలను తన కెమెరాలో బంధించి, ఫోటోగ్రఫీ కలతో అందరిని ఆకట్టుకుంటూ, ఎందరో మన్ననలను పొందుతున్నాడు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి చెందిన ఉమా యాడ్స్ నిర్వాహకుడు జక్కుల రాజు. ఇప్పటికే పలువురు కలెక్టర్లు, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులచే ప్రశంసలు, సన్మానాలు పొందుతూ, జిల్లాలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా రాణిస్తూ, ప్రత్యేకమైన గుర్తింపు సాధించాడు. 25 సంవత్సరాలకు పైగా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేస్తూ, ఇప్పటివరకు సార్వత్రిక ఎన్నికల్లో ఆరు, ఏడు సార్లు ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫీ చేసి, పలువురు రెవెన్యూ ఉన్నత అధికారులతో జక్కుల రాజు అనేకమైన ప్రశంసాలు పొందాడు. అంకితభావంతో తన కెమెరాతో వైవిధ్యమైన ఫోటోలు బంధించి, మంచిర్యాల మున్సిపాలిటీకి పోలీస్ శాఖకు, రెవెన్యూ డిపార్ట్మెంట్ కు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేస్తూ, కొన్ని అద్భుతమైన డాక్యుమెంటేషన్ చేసి, ఉత్తమ ఫోటో గ్రాఫర్ గా గుర్తు పొందాడు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా కలెక్టర్, ఉట్నూరు ఇన్చార్జి పిఓ వరుణ్ రెడ్డి లు రాజుని గాంధారి ఖిల్లా డాక్యుమెంటేషన్ ఆల్బమ్ చూసి, అంకితభావం చేసే అరుదైన ఫోటోగ్రఫీని, డాక్యుమెంటేషన్ విధానాన్ని మెచ్చుకొని, ఉమా యాడ్స్ రాజును ఘనంగా సత్కరించారు. 2017లో అప్పటి జిల్లా కలెక్టర్ కర్ణన్ చే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జిల్లా ప్రతిభ ప్రశంస పత్రాన్ని, అవార్డును స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయనకు ప్రధానం చేశారు. అదే విధంగా రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాలు-2023 ఉత్సవాలకు అద్భుతమైన డాక్యుమెంటేషన్, ఫోటోగ్రఫీ అందించినందుకు సైతం అప్పటి అడిషనల్ కలెక్టర్ రాహుల్ సైతం రాజుకు ప్రశంస పత్రం ఇచ్చి, సత్కరించారు. పోలీస్ మీకోసం అనే డాక్యుమెంటేషన్ ను చూసి అప్పటి కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ సైతం జక్కుల రాజుకు ప్రశంసల వర్షం కురిపించారు. అదే విధంగా జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా మూడు నియోజకవర్గాలలో సుమారుగా 100 మంది వీడియో ఫోటోగ్రాఫర్లను ఏర్పాటు చేసి, వారికి మంచి శిక్షణ ఇచ్చి, ఎన్నికలు విజయవంతం చేసినందుకు అప్పటి మంచిర్యాల ఆర్డీవో వడాల రాములు సైతం జక్కుల రాజు ను ప్రశంస పత్రాలు ఇచ్చి, సత్కరించారు. ఆ నేపథ్యంలోనే సమ్మక్క సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలపై డాక్యుమెంటేషన్ చేసి, గుర్తింపు పొందిన ఉమా యాడ్స్ రాజు రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ కాంపిటేషన్ లో పాల్గొని రెండో బహుమతి సొంతం చేసుకున్నాడు. అదే విధంగా జిల్లాస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పలుమార్లు ఎన్నో అవార్డులు సాధించాడు. అందరితో కలివిడిగా స్నేహపూర్వక ఉండే జక్కుల రాజు ఫోటోగ్రఫీలో రారాజుగా నిలుస్తున్న రాజు మరెన్నో ఉత్తమ డాక్యుమెంటేషన్ తీసి ఫోటోగ్రఫీ లో జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా నిరంతర శ్రామికునిలా శ్రమిస్తున్నాడు. ప్రతినిత్యం ఫోటోగ్రఫీనీ ప్రేమిస్తూ, ఆరాధిస్తూ, ఉమా యాడ్స్ స్టూడియో జక్కుల రాజు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రాఫర్ జక్కుల రాజు పై ప్రత్యేక కథనం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సోలార్ పవర్‌లో స్వయం సమృద్ధి సాధించాలి !

**దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది. ఇటీవల హార్ముజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పలు, పప్పలు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్పత్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా అన్వేషణ సాగాలి.**

మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధారపడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో-గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన్' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్ఎ÷-లోరేషన్ స్కీమ్ ప్రకటించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్ట్రా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు-గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో-గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 24,832 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోమీటర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజి)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగుతుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్-సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అనిశ్చితంగా ఉండే



ప్రక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన్' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పుడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

# క్యాతనపల్లిలో మున్సిపల్ వర్కర్స్ సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18:**

జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజలింగం హాజరై, నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ, క్యాతనపల్లి నూతన కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఎస్ వెంకటస్వామి, అధ్యక్షుడిగా మారపల్లి మహేందర్, కార్యదర్శిగా గడ్డం రమేష్, కోశాధికారిగా కాసర్ల



కుమార్, సహాయ ఉపాధ్యక్షులుగా వి కుమార్, మెరుగు శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా చిప్పకుర్తి రవి, సుధాకర్, కమిటీ సభ్యులుగా కాసర్ల తిరుపతి, బచ్చలి రవి, ఆయిల్ల రమేష్, ఆయిల్ల రాజం, చిప్పకుర్తి రాజు, మారపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి మల్లేష్, ఇప్ప వెంకటి, మెరుగు విష్ణు, మద్దెల లక్ష్మి, వేముల లక్ష్మి లను నియమించడం జరిగిందని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికుల సమస్యల కోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిరంతరం పోరాడతామని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన



తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కష్టపడి పనిచేసి చిన్న చిన్న లక్ష్యాలను సాధిస్తూ పెద్ద లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. మనమంతా ఐక్యంగా ఉన్నంతకాలం అభివృద్ధి వైపు ముందుకు సాగగలుగుతామని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ద్వారా ఆత్మవిశ్వాసం, సమష్టి కృషి ఉంటే మంచి ఫలితాలను సాధించవచ్చనే సందేశం తెలుస్తుందని, పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మహానుభావుల ఆశయాలు, ఆచరణాత్మక పద్ధతులు భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి అవసరాలకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18:**



ఎల్ నినో నేపథ్యంలో రైతులు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో గల గొల్లవాగు మధ్యతరహా ప్రాజెక్టును సందర్శించి నీటి నిల్వ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం నేపథ్యంలో రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ప్రాజెక్టులోని నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. భీమారం మండల తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం ప్రతిపాదిత భూమి, మండలంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న విఓ భవనం పనులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ విలువైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల చదువు, పరీక్షల సన్నద్ధతపై సమీక్షించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే రీతిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడి వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై సూచనలు చేశారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలు, పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సదానందం, ఆర్ఐ రజిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లందు టు మియాపూర్ సమయం మార్చాలని జిల్లా ఉమ్మడి ఆర్ఎంకు, డిఎంకు ప్రయాణికుల మొర.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు టు మియాపూర్ కొత్తగా బస్సు ప్రారంభించినందుకు ఆర్ఎం డిఎం గార్లకు ప్రజలు అభినందనలు ధన్యవాదాలు తెలుపుతూ సమయం మార్చాలని కోరారు. ఇల్లందు నుండి మియాపూర్ వరకు పెట్టిన సూపర్ లగ్జరీ ఎక్స్ప్రెస్ సాయంత్రం



సమయం ఐదు ఐదున్నరకు పెట్టడం వల్ల మియాపూర్ చేరుకునేసరికి రాత్రి 11:30,12 గంటలవుతుంది. దీంతో హైదరాబాదులో లోకల్ బస్సులు దొరికే పరిస్థితి లేదు, బస్సులు పన్నెండు గంటలకి బంద్.మెట్రో సర్వీస్ బంద్ అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మీరు సాయంత్రం ఐదున్నర గంటలకు ఇల్లెందుటూ మియాపూర్ బస్సు సర్వీస్ పెట్టడం వల్ల ఉపయోగం లేకుండా పోయి ప్రయా ణికులు ప్రయాణం చేసే పరిస్థితి ఉండదని ప్రయాణికులు తమ అభిప్రాయం తెలుపుతున్నారు. ప్రయాణికులు మధ్యాహ్నం ఒంటిగంట లేదా రెండు గంటలకు గంటలకు భోజనం చేసి ప్రయాణించే సౌకర్యంగా ఉండే సమయం మూడు గంటలకు ఇల్లందు టు మియాపూర్ బస్సు ప్రయాణం వేళలు మార్చాలని ఇల్లందు ప్రజలు పార్టీల వారు కోరుతున్నారు. మీరు పెట్టిన సాయంత్రం ఐదున్నర గంటల బస్సు సమయం లో మహబూబాబాద్, బయ్యారం,తొర్రూర్ వాళ్ళు మాత్రమే ఎక్కుతారు. నేరుగా హైదరాబాదు పోయే వారికి రాత్రివేళ లోకల్ బస్సులు మెట్రో సౌకర్యం లేక ప్రయాణించే అవకాశం ఉండదని ఇల్లెందుడు డిఎం గారు ఉమ్మడి జిల్లా ఆర్ఎం గారు గ్రహించాలని ప్రజలు కోరుతున్నారు. కనుక సమయాన్ని సాయంత్రం ఐదున్నర గంటలకు కాకుండా మధ్యాహ్నం రెండు గంటలకు కానీ మూడు గంటలకు కానీ పెట్టగలరని ప్రజలు అభిప్రాయం వెలుగుతున్నారు. ఈ ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి జిల్లా ఆరెం, ఇల్లందు డిపో మేనేజర్ సమయాన్ని మార్చాలని ఆకాంక్షిద్దాం.

# పినపాక నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి...

## మంత్రి వివేక్ కు వినతి పత్రం అందజేసిన, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ..

**అక్షర కలం/ పినపాక..**


పినపాక నియోజకవర్గ పరిధిలోని యువతకు స్థానికంగా వంద శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి రాష్ట్ర కార్మిక,ఉపాధి,శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ని కలసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మణుగూరులో జరిగిన మంత్రి పర్యటన సందర్భంగా కార్మికులు, స్థానిక నిరు ద్యోగ యువత, భూనిర్వాసితులు, విద్యా ర్థుల సమస్యలపై రవి మంత్రి వివేక్ వెంకటస్వామి కీ వినతిపత్రం సమర్పిం చారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గం గనులు, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందుతు న్నప్పటికీ స్థానిక యువతకు తగిన స్థాయిలో ఉపాధి అవకాశాలు లభించడం లేదన్నారు. నియోజకవర్గ పరిధిలోని సారపాక లో ప్రఖ్యాత ఐటిసి కర్మాగారం, అశ్వాపురం మండలంలో హెవీ వాటర్ ప్లాంట్, మణుగూరులో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి పరిధిలోని గనులతో పాటు, పలు ప్రైవేట్ కంపెనీలు, మైనింగ్ కాంట్రాక్టర్లు, అను బంధ పరిశ్రమల్లో అర్హత కలిగిన స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఏజెన్సీ నియోజక వర్గం పినపాక లోని పలు మండలాలలో స్థానిక




యువతకు అవసరమైన నైపుణ్యాలు కల్పించి, అవకాశాలతో ఉపాధి కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ను ప్రభుత్వం మరింతగా బలోపేతం చేసి, మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్,ఈవి టెక్నాలజీ, గ్రీన్ మొబిలిటీ, నిర్మాణ రంగం తదితర పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగ ఆధారిత కోర్సులను విస్తరించాలని కోరారు. అదేవిధంగా స్థానిక సింగరేణి భద్రాద్రి పవర్ ప్లాంట్, ఐటీసి, హెవీ వాటర్ ప్లాంట్ తదితర ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన భూనిర్వాసిత కుటుంబా లకు ఉపాధి, పునరా వాసం, పునరావాస ప్రయోజనాలు కల్పించాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, సెలవు లు, భద్రతా ప్రమాణాలు తదితర చట్టబద్ధ హక్కులు సక్రమంగా అమలు చేయడం తో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరిం చేందుకు సమర్థవంతమైన గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు కర్నె రవి విలేకరులకు తెలిపారు. స్థానిక గిరిజన యువతకు ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్, కెరీర్ గైడెన్స్, అప్రెంటిస్, అలాగే కార్మికులు, భూనిర్వాసితులు, నిరుద్యోగ యువత, విద్యార్థుల సమస్య లను నేరుగా స్వీకరించి పరిష్కరించేం దుకు మణుగూరులో ప్రత్యేక లేబర్ ఎంప్లాయిమెంట్, మరియు మరియు స్కిల్ డెవలప్మెంట్ గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేయాలని మంత్రి డా. వివేక్ వెంకటస్వామిని కోరినట్లు తెలిపారు. తన విజ్ఞప్తి తో మంత్రి డా. వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందిం చారని, కార్మికులు, స్థానిక యువత, భూనిర్వాసితులు, విద్యార్థుల సమస్యల పై పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వివేక్ స్పష్టమైన హామీని ఇచ్చినట్లు రవి పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్



స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా టీమిండియా ఆడే 600వ టెస్ట్ మ్యాచ్‌కు నాయకత్వం వహించడం చాలా గర్వంగా ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2027 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోవడమే తమ ముందున్న ఏకైక లక్ష్యమని చెప్పాడు. తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారిందన్నాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భాగంగా శ్రీలంక పర్యటనలో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. రేపు( శనివారం) గాలే అంతర్జాతీయ మైదానంలో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇది భారత్‌కు 600వ టెస్ట్ మ్యాచ్. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఈ మ్యాచ్ జరుగుతుండటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సిరీస్‌కు టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. సిరీస్ గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ రేసులో నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల్లో నేను చాలా సౌకర్యంగా ఉన్నా. శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉంచుకోవడమే మా లక్ష్యం. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే.. కనీసం మేం ఏడు టెస్ట్‌ల్లో గెలవాల్సిన అవసరం ఉంది. ఇక్కడి నుంచి ఫ్రెష్‌గా మెదలుపెడుతాం. అంతేకాకుండా స్వాతంత్ర్య దినోత్సవం నాడే భారత్ 600వ టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఇలాంటి చారిత్రాత్మక పోరుకు సారథ్యం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఆటగాళ్లకు కాస్త సమయం ఇవ్వాలి. కొందరికీ కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అయినా సరే వారికి అండగా ఉంటాం. మూడో స్థానంలో సాయి సుదర్శన్ మెరుగ్గా రాణించాడు. కానీ అతను గాయం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. బీసీసీఐ సీఓఈ, టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదు. మేం కోరుకున్నంత వేగంగా సాయి సుదర్శన్ కోలుకోలేకపోయాడు. అయితే మా జట్టులోని 15 మంది ఆటగాళ్లపై మాకు నమ్మకం ఉంది. తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదు. పేసర్ల ఎంపిక తలనొప్పిగా మారింది. గుర్నూర్ బ్రార్ పాత బంతితోనూ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. బౌన్స్‌ను కూడా రాబడతాడు. అయితే ప్రసిధ్ కృష్ణ వామప్ మ్యాచ్‌లో కూడా సత్తా చాటాడు. సిరాజ్‌తో పాటు రెండో పేసర్ ఎవరా? అనేది తేల్చుకోలేకపోతున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తుది జట్టును ఎంపిక చేస్తాం.'అని శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు.



# సర్ఫరాజ్ స్పిన్ ను సమర్థవంతంగా ఆడగలడు

## టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతలపై మేనేజ్‌మెంట్ స్పష్టతనిస్తే ఉప ఖండపు రారాజుగా ఎదుగుతాడని తెలిపాడు. సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడగలడని అభిప్రాయపడ్డాడు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శనివారం(ఆగస్ట్ 15) నుంచి గాలే ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా తొలి టెస్ట్ మొదలవ్వనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ఫైనల్ బెర్త్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే.. ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. అయితే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో జట్టుకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అశ్విన్.. సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతల గురించి క్లారిటీ ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. 'సాయి సుదర్శన్ గాయంతో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. సర్ఫరాజ్‌కు జట్టులో తన పాత్రపై క్లారిటీ ఇవ్వాలి. కొన్ని కండిషన్స్‌లో అతని సామర్థ్యంపై సందేహం ఉంటే ఆ విషయాన్ని అతనికి చెప్పాలి. ఉపఖండం కండిషన్స్‌లోనే నువ్వు రాణించగలవు, అప్పుడే నీకు అవకాశం ఇస్తామని చెప్పాలి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# ఇరుముడి ప్రీరిలీజ్ వేడుక

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది.



# శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన క్రేజీ కాంబినేషన్ అధికారికంగా పట్టాలెక్కింది. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే చార్మింగ్ హీరో శర్వానంద్, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో కూడిన ఎంటర్‌టైనర్లను తెరకెక్కించే ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తొలిసారిగా కలిసి పనిచేస్తున్నారు. వీళ్లిద్దరి కలయికలో రాబోతున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కుతుండగా తాజాగా ఈ సినిమా టైటిల్‌తో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక ఈ సినిమాకు మేకర్స్ 'జార్జ్ క్రిష్' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, శర్వానంద్ ఎనర్జిటిక్ యాక్టింగ్ ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. సినిమా ప్రారంభోత్సవ రోజే విడుదల తేదీని ప్రకటించి మేకర్స్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈ పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. లాంచింగ్ రోజే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది.





# అతీంద్రియ శక్తుల హర్రర్ స్టోరీ అగధ

ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌కు క్యూ కట్టాయి. వాటిలో 'అగధ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందుకే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగధ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ కూతురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?ఇంతకీ అగధ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగధకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత కేవలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగధ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో కూడిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకూ లక్ష్యాన్ని అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగధ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగధ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగధ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో కాలయంత్రంతో ప్రతినాయకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూతిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శకుడిగా సినిమాపై ప్రభావం చూపించారు ఎం.ఎస్.రాజు. అతీత శక్తులతో కూడిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించినా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే, దర్శకుడిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పీఎం శ్రీ విద్యార్థులను ఆల్‌రౌండర్లుగా తీర్చిదిద్దాలి

-- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

-- విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంచాలి

-- క్షేత్రస్థాయి పరిశీలనలకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ప్రిన్సిపాళ్లకు ఆదేశం





ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చే విద్యార్థులను అన్ని రంగాలలో సామర్థ్యం కలిగి ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ పాఠశాలలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని అంశాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు వారిలో ఉన్న సృజనాత్మకతను బయటికి తీయాలని, పిఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్మాస్టర్లను ఆదేశించారు. చదువుతోపాటు,విద్యార్థి అన్ని అంశాలలో మూర్తిమత్వం అభివృద్ధి చెందేలా పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులను తయారు చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, వివిధ అంశాలలో ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా విశ్లేషించి వారి అభివృద్ధికి, మెరుగైన విద్యను అందించే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని చదువుతోపాటు, ఇతర అంశాలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం పి ఎం శ్రీ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి మూల్యాంకన పద్ధతులను మార్చాలని ,వారి ఆంగ్ల భాష నైపుణ్యాభివృద్ధికి స్పెల్ బి పోటీ లను ఏర్పాటు చేయాలని, బాలికలలోనాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు సమాజంలో రోల్ మోడల్స్ గా ఉన్న మహిళల, ద్వారా చైతన్యం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో రొటీన్ కు భిన్నంగా చదువు ఉండాలని, చదువుతోపాటు, అన్ని అంశాలలో అభివృద్ధి కనిపించాలని, ప్రత్యేకించి బాలికలు పురుషులతో పాటు సమానంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని, బాలికలకు ఇచ్చే స్వీయ రక్షణ అంశంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని చెప్పారు. వచ్చే బాలల దినోత్సవం నాటికి 8, 9, 10 తరగతి విద్యార్థులకు టైపింగ్ లో ప్రావీణ్యం పొందేలా శిక్షణ ఇచ్చి ఉత్తమ విద్యార్థులను సన్మానించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులలో అవగాహన కోసం క్షేత్రస్థాయి పర్యటనకు ముందు నుండే ప్రణాళిక రూపొందించాలని, నామమాత్రపు క్షేత్రస్థాయి సందర్శన కాకుండా, ప్రతిరోజు మనతో ముడిపడి ఉండే అంశాలైన వ్యవసాయం, ఉద్యానం, విద్యుత్తు ఉత్పత్తి, సేవా రంగాలు, బ్యాంకులు, ఇతర సంస్థల పనితీరు, పరిపాలన తదితర అంశాలను వారు స్వయంగా చూసి నేర్చుకునే విధంగా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. పిఎం శ్రీ పాఠశాలల వాతావరణాన్ని పూర్తిగా మార్చాలని, ఉపాధ్యాయులు సైతం వారికి మెరుగైన విద్యతోపాటు, వివిధ అంశాలలో భిన్నమైన విధంగా జ్ఞానాన్ని అందించేందుకు చూడాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఇఓ సుసింధర్ రావు, ఎంఈఓ లు, పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటపటిమ నేటి తరానికి ఆదర్శం

-- అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి



అక్షర కలం నల్గొండ

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటపటిమను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన కలెక్టర్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసహసాలను , ఫోరాటపటిమను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, మిర్యాలగూడ సహాయ బీసీ వెల్ఫేర్ అధికారి, బీసీ నాయకులు చక్రహరి రామరాజు, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు నకిరేకంటి కాశయ్య, కొండ వెంకన్న ,బీసీ సంఘాల ప్రతినిధులు, తదితరులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం




అక్షర కలం : చిట్యాల

చిట్యాల: గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత తదితర అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని వేముల వీరేశం పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

-- పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ సరిత

అక్షరకలం బీబీనగర్



?గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు గ్రామాల సంపూర్ణ వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డిప్యూటీ కమిషనర్ సరిత తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో మంగళవారం ఆమె పర్యటించారు. ?ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్.. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం జలసిరి ( విబిజి రామ్) పథకంలో భాగంగా గ్రామంలో ఫామ్ పాండ్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపిఓ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, ఏపీడి సురేష్, డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీవో , పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి

అక్షర కలం, చౌటుప్పల్



చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్నిర్మాణం పూర్తి చేయాలని చౌటుప్పల మున్సిపల్చెర్మెన్ మొగుదల పావని రమేష్ గౌడ్ కి ఐఎన్టియుసి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తీర్ణంలో భాగంగా చాలా మంది చిరు కార్మికులు ఉపాధి కొల్పోయి,వారు ఎదురుకుంటున్న సమస్యలను ఇబ్బందులను వివరించి వెంటనే ఇంటిగ్రెటడ్ మార్కెట్ నిర్మాణపనులను పూర్తి చేసి కార్మికులకు కేటాయించగలరనికోరారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ తక్షణమే స్పదించి స్థానికశాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులను చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొలని వినయ్, అలిసిరు బాలారాజు,జంగయ్య,తదితరులు,పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల సరఫరాను పూర్తిగా అరికట్టాలి

-- రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్





ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

జిల్లాలో డ్రగ్స్ సరఫరా లేకుండా అన్ని శాఖల అధికారులు ప్రధాన బాధ్యతగా పనిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్, డ్రగ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు అధికారులు నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి అధికారి బాధ్యతతో పనిచేస్తూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మెడికల్ కాలేజీలు, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ,ప్రతి పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలల పరిసరాల్లో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా హైస్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ హాస్టళ్లలో వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆదేశించారు.డ్రగ్స్ సరఫరా ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టి తరచూ తనిఖీలు నిర్వహించాలని,మున్సిపల్ అధికారులు కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ అధికారులు మెడికల్ షాపులను తనిఖీ చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో పొగతాగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం జరిమానా విధించాలని తెలిపారు. అదనపు ఎస్పి రమేష్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించేందుకు పోలీసు బృందాలతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని,ఇప్పటికే జిల్లాలో 29 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని, నేషనల్ హైవేలపై డ్రగ్స్ అక్రమ రవాణాపై నిఘా పెట్టి పట్టుకున్నామని, టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. డ్రగ్స్ సరఫరా, వినియోగానికి సంబంధించి ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలను అరికట్టడం పై ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, రెవెన్యూ, పోలీస్, ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

అక్షరకలం బిబినగర్



బీబీనగర్ మండలం ముగ్ధంపల్లి గ్రామ సచివాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మొఘల్ చక్రవర్తులను ఎదురించి, తెలంగాణ గడ్డపై బహుజన ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శైలజ, వార్డు సభ్యులు మట్ట గోపికృష్ణ, మట్ట శీను, ఆకుల వెంకటేశం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూస్తాం

అక్షరకలం బీబీనగర్

బీబీనగర్ మండల కేంద్రంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చూడటమే తమ ప్రధాన ధ్యేయమని బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామంలో తాగునీటి ఎద్దడిని అరికట్టేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు నిరంతరం మంచినీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంజాల ప్రవీణ్ గౌడ్, మంగ అశోక్, సోమ శివకుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల రవీందర్, కాసుల మహేష్ గౌడ్, పాశం మహిపాల్ పాల్గొనడం జరిగింది.



## వెంకటాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సతీష్

మందమర్రి, ఆగస్టు 18 అక్షర కలం:

మండలంలోని వెంకటాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా వేముర్ల సతీష్ మాదిగను ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జిలు తైదల జంపన్న, ఆసంపెల్లి శివకుమార్ లు నియమించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటి గౌరవ అధ్యక్షులుగా మీరు రమేష్, ప్రదాన కార్యదర్శిగా పొన్నాల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా పొన్నాల శశికాంత్, వేల్పుల రాహుల్, కార్యదర్శులుగా వేల్పుల సాగర్, మెరుగు సాయి, ప్రచార కార్యదర్శిగా ఆత్కూరి శివ, సహాయ కార్యదర్శిగా మెరుగు ప్రభాకర్, కోశాధికారిగా రామగిరి పవన్, కార్యనిర్వాహక సభ్యులుగా వేల్పుల సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి తైదల జంపన్న మాట్లాడుతూ, మాదిగల ఆత్మగౌరవం కోసం మాదిగ జాతి ఐక్యతకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతం చేస్తానన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# తెలంగాణలోనే 'నంబర్ 1'గా నల్గొండ

## మంత్రి కోమటిరెడ్డి మార్క్ డెవలప్‌మెంట్

## రూ. 23.85 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మార్కెట్ నుండి మారుమూల కాలనీల దాకా... మారనున్న నల్గొండ రూపురేఖలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ పట్టణంలో సిసి రోడ్లు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, తాగునీరు, విద్యుత్, పార్కులు ఇలా అన్ని సదుపాయాలను కల్పించి సమస్యలు లేని పట్టణంగా, తెలంగాణలోనే నంబర్



వన్ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో 23 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజ చేశారు. ముందుగా మంత్రి 3 వ డివిజన్లో షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం మీదుగా, అద్దంకి రహదారి వరకు 9 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పానగల్ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి డీఈఓ కార్యాలయం వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర వన్ టైం ఇంప్రూవ్మెంట్ కింద 14.45 కోట్ల రూపాయల తో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా డివిజన్ లలో మాట్లాడుతూ నల్గొండ పట్టణ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని,



పట్టణానికి బయట 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డును చేపట్టడం జరిగిందని, పట్టణంలో 500 కోట్లతో చేపట్టిన సిసి రహదారులు, డ్రైన్ల పనులు పురోగతిలో ఉన్నాయని, మారుమూల శివారు ప్రాంతాలను కలుపుకొని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణంలో రహదారుల ఏర్పాటుతోపాటు, సైడ్ డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్ ,విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలని కల్పిస్తున్నామని, పట్టణానికి 24 గంటలు తాగునీరు అందించేలా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 83 కోట్ల రూపాయలతో వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయగా, నెల రోజుల్లో ఆ వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించే పనులు శరవేగంగా నడుస్తున్నాయని, పట్టణానికి తాగినీటి కై ముఖ్యమంత్రిని ఒప్పించి మరో 300 కోట్ల రూపాయలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇదివరకే పట్టణంలో 125 కోట్ల రూపాయలతో 12 తాగునీటి ట్యాంకులు చేపట్టగా, అందులో ఒకటి పూర్తి అయిందని, డిసెంబర్ నాటికి తక్కిన 11 వాటర్ ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితాయని వెల్లడించారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా ప్రధాన కాలనీలతో పాటు, శివారు గ్రామాలలో కూడా ఒక్కొక్కటి 3 కోట్ల రూపాయలు వెచ్చించి సబ్ స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, అవసరమున్న చోట స్మశాన వాటికలు, దేవాలయాలు,చర్చిలు మసీదులను కట్టిస్తున్నామని, పట్టణానికి మొదటి విడత 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అవసరమైతే మరిన్ని ఇండ్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 15న గొల్లగూడ సమీపంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిష్పక్షపాతంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందించామని, నల్గొండ ను సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. పట్టణంలో లతీఫ్ సాబ్ గుట్ట, శివాలయం గుట్టలకు 150 కోట్ల రూపాయలతో రహదారులను మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని, అంతేకాక రోప్ వే కూడా ఏర్పాటు చేస్తున్నామని, పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన ఛాయా సోమేశ్వర దేవాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 150 కోట్ల రూపాయల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించామని, పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సమస్యలు తీరుస్తామని, పట్టణానికి నడిబొడ్డున ఉన్న నాగార్జున కళాశాల బ్లాక్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, తెలంగాణలోనే మొదటి కళాశాల గా పేరుపొందిన ఎన్జీ కళాశాలను మోడల్ కళాశాలగా తీర్చిదిద్దేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు, మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేసేందుకు ఇటీవలే 3 కోట్ల రూపాయలతో పెట్రోల్ పంపును ప్రారంభించామని, 2 కోట్ల రూపాయలతో సూపర్ మార్కెట్ నిర్మిస్తున్నామని, అంతేకాక మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గోదాముల నిర్వహణ, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి చేయిస్తున్నామని, సంఘంలో లేని మహిళలు కొత్త సంఘాలుగా ఏర్పాటు కావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పన వల్ల పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని అన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలకతీతంగా నల్గొండ కార్పొరేషన్ ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తున్నారని, పట్టణంలో రహదారుల ఏర్పాటుతో పాటు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, హైమాస్ లైటింగ్, సుందరీకరణ వల్ల పట్టణానికి మరింత శోభను తీసుకొస్తుందని అన్నారు. కార్పొరేటర్లు మల్లీశ్వరి, బొడ్డుపల్లి లక్ష్మి ,కవిత, వేణు, తదితరులు మాట్లాడారు. డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మున్సిపల్ కమిషనర్ వంశీ, ఆర్ అండ్ బి ఎస్ ఈ పున్నమోహన్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, డిటిడిఓ, ఏసీఎస్ డైరెక్టర్ నాగరత్నం, కార్పొరేటర్లు స్వాతి, కవిత, జాతీయ రహదారి అధికారులు, తదితరులు ఉన్నారు.

# నూతన తహసీల్దార్‌గా అంబటి ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ



**అక్షరకలం నాంపల్లి**

నాంపల్లి మండల నూతన తహసీల్దార్‌గా అంబటి ఆంజనేయులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తానని, ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. స్థానిక అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్యాపేట జిల్లా సర్పంచుల జనరల్ సెక్రటరీగా సంగెం సర్పంచ్ మల్లేష్ నియామకం



**తుంగతుర్తి ఆగస్టు 18 (అక్షర కలం)**

తుంగతుర్తి మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్ ను హైదరాబాదులో వనస్థలిపురం జైత్ర ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్న , రాఘవేంద్రా రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా సర్పంచుల జనరల్ సెక్రటరీగా సర్పంచ్ కలకోట్ల మల్లేష్ నీయమించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేటజిల్లా నూతన సెక్రటరీగా మల్లేష్ మాట్లాడుతూ... నా యొక్క ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సర్పంచుల ఫోరం కు మరియు తెలంగాణ ప్రజాకవి ఏపూరి సోమన్న కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సర్పంచుల సమస్యలు, హక్కుల కోసం కృషి చేస్తానని అన్నారు. సర్పంచుల జిల్లా జనరల్ సెక్రటరీగా మల్లేష్ ను తుంగతుర్తి మండల సర్పంచ్లు, గ్రామస్తులు, నాయకులు, అభిమానులు వారిని అభినందించారు.

# బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి సాగర్:అక్షర కలం**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బహుజనుల రాజ్యం కోసం బహుజనుల ప్రయోజనాల కోసం హక్కుల కోసం 365 సంవత్సరాల క్రితమే మొగలులను బ్రిటీషర్లని ఎదిరించి గోల్కొండ కోటపై బహుజనుల జెండాను ఎగరవేసిన యుద్ధ వీరుడు ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడంబహుజనులకు గర్వకారణమని కొనియాడారు .అయన సాధకులుగా మనమందరం పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పిడిగం నాగయ్య ముదిరాజ్, జటావత్ లాలూ నాయక్, నర్సింగ్ వెంకన్న గౌడ్, వట్టాల శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్‌బి నెల్లికల్, మేకపోతుల కార్తీక్ గౌడ్ , వల్లందాసు వెంకటేశ్వర్లు గౌడ్, గుండె గోని రాజేష్ గౌడ్, వీరబోయిన మల్లికార్జున్, తిమ్మాయిపాలెం సర్పంచ్ శౌరి నాయక్, కొర్ర శంకర్ ఎల్లాపురం తండ, రంగుండ్ల సర్పంచ్ గోపాల్ నాయక్, తునికినూతల సర్పంచ్ జటావత్ బోడక, రామావత్ హనుము, వల్లవాయి అశోక్, కిషన్ నాయక పాల్గొన్నారు.

# మహా ధర్నా పోస్టర్ విడుదల

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి: తెలంగాణ పవర్ ఎంప్లాయ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో "చలో విద్యుత్ సౌదా మహా ధర్నా పోస్టర్ ని నాగర్ కర్నూల్ సర్కిల్ ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు జీూజ ఆధ్వర్యంలో విడుదల చేసారు ఉద్యోగులు ఆర్టిజన్లు మరియు పెన్సన్కు సంబంధిన ూ=జ-2026 వేతన కమిటీ ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదాద్రి టర్నల్ పవర్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చెయ్యవద్దు అన్నారు, ఆర్టిజన్ల ూూజుదీ రూల్స్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు 1999 నుండి 2004 బ్యాచ్ ఉద్యోగులకు జూఖీ శీ ూఖీ అమలు చేయాలి అని కోరారు రిటైడ్ ఉద్యోగులకు ూఖీ వాళ్ళతో సమానంగా వైద్య సదుపాయాలు కల్పించడం తో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి అన్ని క్యాడర్లలో రెగ్యులర్ ప్రెమోషన్ ఇవ్వాలి అని ఉద్యోగులు కోరుతున్నారు సీలింగ్ లేకుండా జూఖీ ఉద్యోగుల యాజమాన్య వాటాను చెల్లించాలి, పొరుగు రాష్ట్రాశీ మహారాష్టా మాదిరిగా రైతు డిస్కం లను ఏర్పాటు చేయాలన్నారు అన్ని సబ్స్టేషన్ లలో ఆపరేటర్స్ ని నియమించాలని కోరారు ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ లను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రంలో జీూజ నాయకులు మరియు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్





**అక్షరకలం నల్గొండ**

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం పై ఆయన సమీక్షించారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ కు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, అయా ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీలను త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, ఆ బృందం ద్వారా పునరావాస ప్యాకేజీలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను పరిష్కరిస్తూ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ ఆర్ డి మాధవి, ఆర్డీవోలు, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు హాజరయ్యారు.

# చండూరులో రాజకీయ సెగ:

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లకు మున్సిపల్ చైర్మన్ సవాల్!

## -- నేను అవినీతి చేసినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తా...

## -- శనివారం ఆంజనేయ స్వామి గుడిలో ప్రమాణానికి సిద్ధమా?



**అక్షరకలం, చండూరు**

చండూరు మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రభుత్వ అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. బస్ షెల్టర్ నిర్మాణం, వైన్ షాపులు, పండ్ల వ్యాపారుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేశారంటూ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధమని స్పష్టం చేశారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, శనివారం ఉదయం 9:00 గంటలకు చండూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రమాణం చేయడానికి పాలకవర్గంతో సహా సిద్ధంగా ఉన్నామని, కూసుకుంట్ల కూడా వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపించినా ముక్కు నేలకు రాసి చైర్మన్ పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని, నిరూపించలేకపోతే కూసుకుంట్ల రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో స్థానిక వ్యాపారులు కూడా పాల్గొని తాము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని స్పష్టం చేయగా, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ఐతరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం,

## జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

**అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :**

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,...... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు లభించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, ఆయన చూపిన సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమాజంలో వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషిని నేటి తరానికి తెలియజేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గౌడ కుల సంఘాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పించారు.



# మనోవికాస్ పాఠశాలలో ఘనంగా ఘనంగా మొయ్య లావణ్య పుట్టినరోజు వేడుకలు



**మందమర్రి, ఆగస్టు 18 అక్షర కలం:**

పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో మంగళవారం మొయ్య లావణ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు మొయ్య లావణ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లావణ్య స్నేహితులు హాజరై, వేడుకల్లో పాల్గొని, లావణ్య తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , లావణ్య భర్త మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో చేపట్టే సేవా కార్యక్రమాలను వివరించారు. రానున్న డిసెంబర్ నెలలో అవసరమైన వారికి ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పేద కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే, వారి కుటుంబ సభ్యులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. సేవే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగుతుందని, ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావణ్య కుటుంబ సభ్యులు, స్నేహితులు, మనో వికాస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మందమర్రి, ఆగస్టు 18 అక్షర కలం:**

బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో మొఘల్ ఆధిపత్యానికి, స్థానిక భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, తెలంగాణ ప్రజల జానపద సంప్రదాయంలో వీరుడు, బహుజన నాయకుడు, ప్రజల కోసం పోరాడిన రాజుగా గుర్తిస్తారని కొనియాడారు.పాపన్న గౌడ్ 1650 ప్రాంతంలో ఖిలాషాపూర్ ప్రాంతంలో జన్మించగా, చిన్నతనంలో తండ్రిని కోల్పోయి, తల్లి సర్వమ్మ సంరక్షణలో పెరిగి, కల్లుగీత కార్మికుడిగా జీవితం కొనసాగించడం జరిగిందని తెలిపారు.అప్పటి సామాజిక, రాజకీయ అణచివేతకు వ్యతిరేకంగా తన అనుచరులతో కలిసి గెరిల్లా పోరాటం సాగించారన్నారు.తెలంగాణలో ఖిలాషాపూర్, తాటికొండ, షాపూర్ తదితర ప్రాంతాల్లో కోటలను నిర్మించి, తన ఆధిపత్యాన్ని విస్తరించారని తెలిపారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారిని తన సైన్యంలో చేర్చుకొని, పోరాటం చేసిన గొప్ప యోధుడు వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, మొఘల్ సైన్యాలతో అనేకసార్లు యుద్ధం చేసి, కొంతకాలం తెలంగాణలోని పలు ప్రాంతాలపై తన ప్రభావాన్ని నెలకొల్పారని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహం ప్రారంభించడం చాలా గొప్ప విషయమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సౌళ్ల వెంకగౌడ్, నోముల శ్రీనివాస్, వీరగోని భాస్కర్, బుర్ర ఆంజనేయులు, బండి శంకర్, వీరేందర్, తాళ్లపల్లి శంకర్, గుడిసెల రాజా, శంకర్, రాజా, కత్తి నరస గౌడ్, శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్, గంగాదర్, రాజకుమార్, శ్రీనివాస్, గంగాధర్, కిష్టా గౌడ్, రవీందర్, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, పోష గౌడ్, రవీందర్, వేటూరి సత్యనారాయణ, దూలం సదయ్య, రమేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించాలి**

**సింగరేణి మండలం రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం కారేపల్లి :**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కారేపల్లి--రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రవేశాలు, విద్యా ఫలితాలు, వారికి అందుతున్న భోజనం, వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జీఓ నం.97 రద్దు చేయాలి.. ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నం.97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేష్ పటేల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మార్పుల వల్ల పాలిటెక్నిక్ కళాశాలలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థను కొనసాగిస్తూ పాలిటెక్నిక్ విద్యను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి విద్యా సంస్థలను ఇతర వ్యవస్థల్లో విలీనం చేయడం వల్ల ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.పాలిటెక్నిక్



కళాశాలల్లో మౌలిక వసతులు, ఆధునిక కోర్సులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అనుసంధానం, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వాటిని బలోపేతం చేయాల్సింది పోయి కొత్త విధానాల్లోకి చేర్చే ప్రయత్నం చేయడం సరికాదన్నారు.ప్రభుత్వం వెంటనే జీఓ నం.97ను రద్దు చేసి పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి ముఖ్యమంత్రి నివాసం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నితిన్, ఎస్ఎఫ్ఎస్ కో-కన్వీనర్ నరేంద్ర, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సురేష్ నాయుడు, మాల్ద కళాశాల అధ్యక్షుడు తేజ, ఎస్‌వీఎం అధ్యక్షుడు మంజునాథ్, నగర కార్యాలయ కార్యదర్శి సాయి హర్ష, ఉదయ్, మురళి, ప్రణీత్, రోహిత్, భార్గవ్, నవ్య, శ్రావణి, అనుశ్రీ, శ్రీలతతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కేసుల నమోదు తప్పనిసరి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. డి. రామారావు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని మమత జనరల్ హాస్పిటల్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను జిల్లా వైద్య మరియు




ఆరోగ్యశాఖ అధికారి డా. డి. రామారావు ఈ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు సంబంధిత వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా క్యాన్సర్ కేసుల నమోదు, ఏఎఫ్‌పీ(అక్యూట్ ఫ్లాసిడ్ పెరాలసిస్) పర్యవేక్షణ, టీకాలతో నివారించగల వ్యాధుల (వ్యాక్సిన్ ప్రింటబుల్ డిసీజెస్) పర్యవేక్షణ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. డి. రామారావు మాట్లాడుతూ, క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ డిసీజ్ గా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో క్యాన్సర్ కేసుల నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, దయాగ్నోస్టిక్ ల్యాబొరేటరీలు, రక్త పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ కేంద్రాల్లో క్యాన్సర్ నిర్ధారణ అయిన ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ఫ్రైజూం://ఝుఅఎవతీజూశీఖీథ్రీ.వశ్రీఖఅస్త్రుఖు.ప్రశీజ.అఅ క్యాన్సర్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

# పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి చౌక్ సమీపంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం, ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజం కోసం ఆయన చూపిన ధైర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మాజీ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, బీజేపీ సీనియర్ నాయకులు తులసి గౌడ్, సందీప్ గౌడ్, మధు గౌడ్, రఘు గౌడ్, నల్లారెడ్డి, శ్రీమన్నారాయణ, శంకర్, బీజేవైఎం నాయకులు పాండు, మోహన్ రెడ్డి, సతీష్, రమేష్, పవన్, బజరంగ్ భాస్కర్, మహిళా మోర్చా నాయకురాలు భారతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు 100 శాతం హాజరు ఉండాలి..జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మండల విద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ సహకారంతో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలన్నారు.ఎఫ్ ఆర్ ఎస్ హాజరు 100 శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలన్నారు.ఉపాధ్యాయులు సెలవు తీసుకోవాల్సి వస్తే తప్పనిసరిగా సంబంధిత ఎంఈఓ లేదా డీఈఓ నుంచి ముందస్తు అనుమతి పొందాలని,అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను గణనీయంగా పెంచేలా క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. హాస్టళ్లలో సీట్లు లభించని విద్యార్థులను గుర్తించి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.



పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న డ్రాప్‌బాక్స్ అంశాలను పది రోజుల్లోగా క్లియర్ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రాప్‌బాక్స్ క్లియరెన్స్ కోసం ఒక్కో పాఠశాలకు ఒక నోడల్ అధికారిని నియమించి, తరగతి వారీగా పర్యవేక్షణ చేయాలన్నారు.ఆధార్,అపార్ తదితర అంశాల్లో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యల కారణాలను గుర్తించి నివేదిక సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. హైస్కూల్ విద్యార్థులు ఫిజిక్స్ వాల,అన్ అకాడమీ వంటి ఆన్‌లైన్ విద్యా వేదికల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి,లాగిన్ అయ్యేలా చూడాలని సూచించారు.సంబంధిత పాఠ్యాంశాల వీడియోలను ఇంటి వద్ద వీక్షించేలా ప్రోత్సహించి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని, నిధులు తిరిగి వెళ్లకుండా అవసరమైన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత,పోషణ్ యాప్ నమోదు,ఆహార రిజిస్టర్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఎల్పీజీ సౌకర్యం ఉన్న పాఠశాలల వివరాలను పోషణ్ యాప్‌లో అప్‌డేట్ చేయడంతో పాటు, భోజనం నాణ్యతపై పాఠశాల కమిటీ అభిప్రాయాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పాములు వంటి విషపురుగులు పాఠశాల ప్రాంగణంలోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో భద్రత,పరిశుభ్రతను పర్యవేక్షించేందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.బవిత కేంద్రంలో నిర్వహించే స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని విద్యార్థులకు ఉపయోగకరంగా, ఆకర్షణీయంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని వేగవంతం చేసి సెప్టెంబర్ 5లోగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యూనిఫాంలు అందించాలన్నారు.విద్యార్థుల అవసరాల దృష్ట్యా మరుగుదొడ్ల నిర్మాణ,మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి,100 శాతం ఉత్తీర్ణత సాధించేలా పాఠశాలల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పాఠశాలలను తరచూ తనిఖీ చేసి, విద్యా ప్రమాణాలను పర్యవేక్షించాలన్నారు.జిల్లాలోని అన్ని కోచింగ్ సెంటర్లను ఎంఈఓలు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు.అలంపూర్ చౌరస్తాలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు మెమోలు, టీసీలు జారీ చేయకుండా పెండింగ్‌లో ఉంచిన సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంఈఓను ఆదేశించారు. విద్యార్థులకు మెమోలు ఇవ్వని పాఠశాల యాజమాన్యంపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి,అన్ని మండలాల పాల్గొన్నారు.


# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకం.

**బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాటం.**

**జయంతి కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే.**

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్న కలెక్టర్, ఇతర అతిథులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించిన గొప్పవీరుడని కొనియాడారు. సర్దార్ పాపన్న గౌడ్ కేవలం ఒక వీరయోధుడే కాకుండా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. పేదల కోసం ఆయన చేసిన త్యాగం, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ మొగల్ రాజుల దురాగతాలకు, నిజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అచంచల ధైర్యసాహసాలతో పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అర్పించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సమానత్వం, ఆత్మ గౌరవ ప్రతీకగా పాపన్న నిలుస్తారన్నారు. ఆయన జయంతి సందర్భంగా త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి తరానికి గర్వకారణమనీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, జిల్లా అధికారులు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, గణపతి రెడ్డి, లింగాచారి, ఇతర అధికారులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955